

తాండూర్: కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేస్తున్న బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



దండేపల్లి: నాగ సముద్రం ర్యాలీలో మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు



బెజ్జూర్: కుకుడలో వృద్ధుడిని సన్మానిస్తున్న సిర్పూర్ అభ్యర్థి కోనేరు కోనప్ప

# కారు జోరు.. విపక్షాలు బేజారు

- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- ఆయా నియోజకవర్గాల్లో పాల్గొన్న బాల్కసుమన్, దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప
- ఇంటింటికీ వెళ్తూ ప్రభుత్వ పథకాలు, పార్టీ మ్యానిఫెస్టోపై చర్చ
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- కాంగ్రెస్, బీజేపీ నేతల్లో కానరాని జోష్

జైపూర్: టేకుమట్లలో చెన్నూర్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు





తిర్యాణి: పార్టీలో చేరుతున్న వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న ఆసిఫాబాద్ అభ్యర్థి కోవ లక్ష్మి

రెబ్బెన: బీఆర్ఎస్ లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అత్రం సక్కు



మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గ్రామాల్లో రోడ్‌షోలు, సమావేశాలతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇక శ్రేణులు ఇంటికంటికీ వెళ్లి గతంలో ప్రభుత్వం చేపట్టిన పథకాలతో పాటు పార్టీ మ్యానిఫెస్టోను వివరిసున్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ ఓట్లను అభ్యర్థిస్తు న్నారు. అయితే ఆయా చోట్ల జనం వారికి బ్రహ్మరథం పడుతున్నారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం బేజారవుతున్నాయి. మంగళవారం మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, ఆసిఫాబాద్, సిర్పూర్, నియోజకవర్గాల్లో దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, బాల్క సుమన్, కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప, సభలు.. సమావేశాలు నిర్వహించి.. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.



కోటపల్లి : కొండంపేటలో బాల్క సుమన్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు



పాతమంచిర్యాలలో మహిళను ఓటడుగుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి సతీమణి రాజకుమారి



మందమర్రి 11వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కాగజ్ నగర్ లో ప్రచారం చేస్తున్న సిర్పూర్ అభ్యర్థి సతీమణి రమాదేవి



ఆసిఫాబాద్ టౌన్: సందీప్ నగర్ లో ప్రచారం చేస్తున్న పార్టీ నేత అరిగెల నాగేశ్వర్ రావు



సీసీసీ నస్పూర్: మాట్లాడుతున్న యువనేత విజిత్ రావు